శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో కార్తీకదీపోత్సవం

## వేడుకగా సామూహిక సత్యనారాయణ వ్రతం





**బుచ్చి నవంబర్ 24 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలో కార్తీక మాసం పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం వారి ఆద్వర్యంలో కార్తీక దీపోత్సవం, సామూహిక సత్యనారాయణ వ్రతం వేడుకగా నిర్వహించారు. సుధాకర్ స్వామి వేదమంత్రోచ్చరణతో స్వామి వారికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. కాకరపర్తి ప్రభాకర్ దంపతులు, ఇనుగూరు శ్రీనివాసులు దంపతులు పీటల మీద కూర్చొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దఎత్తున జంటలు సత్యనారాయణస్వామి వ్రతంలో పాల్గొన్నారు. శ్రీవీరవెంట సత్య నారాయణస్వామి వారి వ్రతం అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించి స్వామివారి కథలు భక్తులకు వినిపించారు. అనంతరం కార్తీక దీపోత్సవం కన్నుల పండుగాగా నిర్వహించారు. గంగా హారతి చేశారు. అనంతరం పెద్దఎత్తున భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి నిర్వాహకులు కాకరపర్తి ప్రభాకర్,ఇనుగూరు శ్రీనివాసులు మాట్లాడుతు ఈ సంవత్సరవం తో 19 సంవత్సరాలు పూర్తి అయిందని వారు తెలిపారు. కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు, కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్యులు ఇనుగూరు బాలయ్య,దర్శి బాలు,లాయర్ ఇన్నమూరి నరసింహరావు, తెల్లనాకుల ఆదినారా యణ, ఆర్యవైశ్య యూత్ నాయకులు ఇనుగూరు సునీల్, ఇనుగూరు సుబ్బారావు, గుబ్బా సూరి,సివిఆర్,గుబ్బా సత్యం, బచ్చు సుబ్బారావు,గాదంశెట్టి ఆదినారాయణ, గునుపూడి మాలకొండయ్య , పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కార్తీక వనభోజన మహోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



**కావలి, నవంబర్24 ప్రభాతవార్త** కావలి రెడ్డి సంక్షేమసంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 1వతేది నిర్వహిస్తున్న కార్తీక వనభోజన మహోత్సవానికి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిని రెడ్డి సంక్షేమసంఘం నేతలు ఆదివారం ఆహ్వానించారు. కావలి ముసునూరులోని ఎమ్మెల్యే నివాసానికి రెడ్డి సంక్షేమసంఘం అద్యక్షులు, ప్రముఖ వాస్తు, హోమియోవైద్యులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు వింత కృష్ణారెడ్డి నాయకత్వంలో రెడ్డి సంక్షేమసంఘం నేతలు వెళ్లారు. వనభోజన మహోత్సవానికి విచ్చేయాలని ఎమ్మెల్యేను ఆహ్వానించారు. కావలి ఏటూరి రామిరెడ్డి కళ్యాణమండపంలో జరిగే ఈ మహోత్సవానికి విచ్చేయాలని కోరారు.

## స్టీల్ అండ్ సిమెంట్ షాపులో చోరీ

**కావలి, నవంబర్24 ప్రభాతవార్త** కావలి మున్సిపాలిటి పరిధిలోని ముసునూరులో జైశంకర్ స్టీల్ అండ్ సిమెంట్ షాపులో గుర్తుతెలియని దుండగులు ఆదివారం తెల్లవారుజామున చోరీచేశారు. ఈ షాపులో 60వేలరూపాయల నగదు చోరీ అయినట్లు పోలీసులు తెలిపారు. అయితే, యజమాని తుళ్లూరు నరేష్ ఎక్కువ నగదును దుండగులు చోరీచేసినట్లు చెబుతున్నాడు. క్లూస్ టీమ్ చోరీజరిగిన షాపులో వేలిముద్రలు సేకరించారు. కావలి రూరల్ ఎస్ఐ తిరుమలరెడ్డి సంఘటన ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మాలకొండలో ఆక్రమణలు నిలుపుదల చేసిన పారెస్టు అధికారులు

### ఈ నెల 20న ప్రచురించిన వార్తకు స్పందన

**వలేటివారిపాలెం నవంబరు 24, ప్రభాతవార్త** సుప్రసిద్ద శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ సన్నిధి మాలకొండలో కొండ కింద జరుగుతున్న ఆక్రమణలను నిలుపుదల చేశారు. ఈ మేరకు ఆదివారం చుండి సెక్షన్ అటవీ అధికారి తన సిబ్బందితో మాలకొండలోని సంఘటనాస్థలికి వెళ్లి నిందితులుకు నోటీసులు జారీ చేశారు. మాలకొండలో గత కొంతకాలంగా నేషనల్ హైవే 167బి పక్కన అటవీశాఖకు చెందిన స్థలాలను యధేచ్ఛగా ఆక్రమించుకొని గృహాలు నిర్మిస్తున్నారు. ఈ విషయమై ఈ నెల 20వ తేదీన వార్త జాతీయ దినపత్రిక నెల్లూరు జిల్లా మినీ ఎడిషన్‌లో వార్తా కథనం ప్రచురితమైంది. ఇందుకు స్పందించిన కావలి పారెస్టు రేంజర్ రామిరెడ్డి,చుండి సెక్షన్ అధికారి సురేష్‌లు వెనువెంటనే స్పందించా రు. ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు సహేతుకం కాదన్నారు. నిజానిజాలు విచారించు నిమిత్తం చుండి సెక్షన్ ఆఫీసర్ సురేష్‌తోపాటు సెక్షన్ బీట్‌ఆఫీసర్లంతా ఆదివారం మాలకొండ వచ్చారు. పలువురు అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను పరిశీలించారు. ఆక్రమణదారులును పిలిపించారు. నిర్మాణాలకు సంబందించిన హక్కుపత్రాలను చూపించాల్సిందిగా కోరారు. దీనితో ఎటువంటి పత్రాలు పొందుపరచలేదు. దీంతో నిర్మాణాలు నిలిపేశారు. ఈ మేరకు నోటీసులు జారీచేశారు. వివరణ కోరారు. ఆక్రమణలు కొనసాగించినా, ప్రోత్సహించినా కేసులు బనాయిస్తామని హెచ్చరించారు. ఆక్రమణల ప్రాంతంపై ఆలయం మరియు అటవీశాఖలకు ఏ మేరకు అధికారం ఉందనే విషయమై త్వరలో జాయింట్ ఇన్స్‌పెక్షన్ కార్యక్రమం ఏర్పాటుచేస్తున్నట్లు సురేష్ తెలిపారు. ఈమేరకు పూర్తి సర్వేనిమిత్తం రెవిన్యూ అధికారులును సంప్రదించనున్నట్లు ఆయన వివరించారు.

**ఆక్రమణ భూమిపై స్పష్టతలేని పారెస్టు,దేవాలయ అధికారులు:** అక్రమణలకు గురైన భూమి ఏ డిపార్టుమెంటుకి చెందినది అనే విషయమై పారెస్టు,దేవాదాయశాఖాధికారులుకు స్పష్టత లేదు. సదరు భూమి తమశాఖది కాదంటే తమశాఖది కాదంటూ దేవాదాయ,పారెస్టు డిపార్టమెంటుల అధికారులు దాటవేస్తున్నారు. వీరి నిర్లక్ష్యదోరణితో ఆక్రమణదారులకు అవకాశం కలిగినట్లైంది. మాలకొండ దేవాలయానికి అయ్యవారిపల్లె రెవిన్యూలో ఖాతా నంబరు 20001402లో సర్వేనంబరు 121లో సుమారు 433.40సెంట్లు అటవీభూమి ఉంది. కొండపైన కొండకింద గల ఈ భూమిలో కొండలు,గుట్టలు ఉండేవి. భక్తుల అవసరాల మేరకు వీటిని చదును చేసి పలు భవనాలను, రహదారులును నిర్మించారు. గతంలో మరికొంత భూమిని మాలకొండ నివాసితులుకు ఇంటినివేశన స్థలాలకు పొజిషన్ ఇవ్వగా ఇండ్లు నిర్మించుకొని నివాసాలు ఉంటున్నారు. గతంలో ఈ సర్వేనంబరు ఆక్రమణలకు గురవుతుందని అప్పటి ఆలయ అధికారులు న్యాయస్థానాలు ఆశ్రయించారు. ఇప్పటికీ న్యాయస్థానంలో నలుగుతుంది. అయినా ఆలయభూమి ఏదో,పారెస్ట్ భూమి ఎదో ప్రస్తుతం స్థానికంగాఉన్నటువంటి ఈ రెండు శాఖల అధికారులకు స్పష్టత లేకపోవడం పలువురిని ఆశ్చర్యచకితులును చేస్తుంది. అధికారులు విధుల్లో చేరేటపుడు చార్జ్ తీసుకునేటపుడు ఆలయానికి గల ఆస్తులు,అప్పులుతోపాటు పూర్తి వివరాలుతో చార్జ్ తీసుకుంటారు. అలాంటపుడు ఈ విషయమై స్పష్టత లేకపోవడం సంబందిత అధికారులు నిర్లక్ష్యంగా పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. సమస్య ఉత్పన్నం అయ్యేంతవరకు స ్పష్టత కోసం ప్రయత్నించకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. దారుణంగా రెవిన్యూ అధికారులను సంప్రదించాలని అటవీ శాఖాధికారులు నిర్ణయించారు. ఈ మేరకు జాయింట్ ఇన్స్‌పెక్షన్ కోసం తహసిల్దార్‌ని సంద్రించనున్నట్లు అటవీ శాఖాధికారి సురేష్ తెలిపారు.

## సోమశిల నీటిమట్టం



అనంతసాగరం, నవంబర్24ప్రభాతవార్త: మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం సాయంత్రానికి 5000 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో70.77టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 400, ఎన్ఎఫ్‌సికి 700, పెన్నా డెల్టాకు 2250, కండలేరు వరద కాలువకు2100 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.59మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బంది పెట్టవద్దు : కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు అర్బన్, నవంబర్ 24, ప్రభాతవార్త** ఫీజులు సకాలంలో చెల్లించ లేదని స్టూడెంట్స్ ను వేధించ వద్దని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలను హెచ్చరించారు. కొన్ని కళాశాలల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్మెంట్ చేయలేదనే కారణంతో క్లాసులకు రానివ్వకపోవడం, ప్రాక్టికల్స్‌కు హాజరు కానివ్వక పోవడం, పాస్ సర్టిఫికెట్లు జారీ చేయకపోవడం వంటి అంశాలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయని, ఫీస్ రీయింబర్స్‌మెంట్ విషయంలో విద్యార్థినీ విద్యార్థులను వేధింపులకు గురిచేస్తే కళాశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను నేరుగా కాలేజీలకు విడుదల చేస్తామని, పాత బకాయిలు కూడా క్రమంగా విడుదల చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించినందున పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులను ఫీజులు విషయమై వేధించరాదని కలెక్టర్ కోరారు. ఈ మేరకు కళాశాలల ప్రిన్సిపల్స్‌తో విద్యా శాఖ అధికారులు సమావేశం ఏర్పాటు చేసి ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయమై విద్యార్థులను తరగతులకు హాజరు కానివ్వడం లేదని లేదా ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కానివ్వలేదని, పాస్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని జిల్లాలో ఎక్కడైనా ఫిర్యాదు అందితే, సదరు యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపామని కలెక్టర్ ఆనంద్ చెప్పారు.

# సోలార్‌లో రూ.20వేల కోట్ల దోపిడి



- అంతర్జాతీయ ఆర్థిక నేరస్థుడు జగన్
- ఆదానీతో జరిగిన చర్చలను బహిర్గతం చేయాలి
- దమ్ముంటే అవినీతికి పాల్పడలేదని ఎఫ్‌బీఐకి చెప్పాలి

**నెల్లూరు, నవంబర్ 24, ప్రభాతవార్త-వైద్యం** రూ.20 వేల కోట్లు సోలార్ పవర్‌లో జగన్‌కి ముడుపులు అందాయని రాష్ట్ర ఆక్వాకల్చర్ డవలప్‌మెంట్ అధారిటి చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి వెల్లడించారు. ఆదివారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో వెంకటరమణ రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆదానీతో మూడు సార్లు జగన్‌మోహన్‌రెడ్డి చర్చలు జరిపాడని, ఆ చర్చల్లో దేనిని గురించి మాట్లాడాడో ప్రజలకు తెలియజేయాలని ఆనం డిమాండ్ చేశారు. రాష్ట్ర లబ్ది కోసం ఏం మాట్లాడాడో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అయితే ఆ సమా వేశాల్లో జగన్ ఆదానీలకు తప్ప వేరే వారికి ఆ చర్చల్లో ప్రభుత్వానికి సంబంధించిన వ్యక్తులకు అందులో అవకాశం ఎందుకు లేదని ప్రశ్నించారు. అయితే చంద్రబాబునాయుడు కూడా ప్రముఖ పారిశ్రామిక వేత్తలతో సమావేశం అవుతాడని అందులో చీఫ్ సెక్రటరీ, ప్రిన్సిపల్ సెక్రటరీ, ఇండస్ట్రీయల్ కి సంబంధించిన మంత్రులు కూడా ఉంటారని తెలిపారు. అలాంటి ఒక వ్యక్తి కూడా లేకుండా మీరు ఇద్దరే ఏం చర్చించుకున్నారని ఆయన ప్రశ్నించారు. అవినీతిలో జగన్‌మోహన్‌రెడ్డి అంతర్జాతీయంగా ఎదిగిపోయాడని వెంకటరమణారెడ్డి ఆరోపించారు. గౌతమ్ ఆదానిని జగన్ మూడు సార్లు కలిశారు.. రహస్యంగా ఎందుకు కలిశాడని నిలదీశాడు. సీఎం చంద్రబాబు కూడా అనేక మందిని కలిశారు. అధికారికంగా కలిసి ఎందుకు కలిశారో మీడియాకి సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. మీ ఇద్దరి రహస్య చర్చ గురించి అందరికి తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేను అవినీతి చేయలేదు అని జగన్ అంటున్నాడని, తప్పు చేయకపోతే న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌ని అమెరికాకి పంపమని, అక్కడ ఎఫ్‌బీఐ వాళ్ళకి జగన్‌కి ఈ అవినీతికి ఎలాంటి సంబంధం లేదని చెప్పించాలన్నాడు. జగన్ నువ్వే అమెరికాకు వెళ్లి ఈ అవినీతిలో నాకు ఎలాంటి ప్రేమయం లేదని ఎఫ్‌బీఐ వాళ్ళకే చెప్పాలని ఆనం రమణారెడ్డి సూచించాడు. అలా చెప్పే ధైర్యం నీకు ఉందా జగనంటూ ఆనం సూటిగా ప్రశ్నించాడు. లేని పక్షంలో నువ్వు ఆర్థిక నేరస్తుడవేనన్నారు. రూ.1750 కోట్ల రూపాయల లంచం తీసుకున్నావ్ అని ఎఫ్‌బీఐ చెబుతోందని,ఆడబ్బులు ఎక్క ఉన్నాయి అంటూ జగన్‌ని ఆనం ప్రశ్నించాడు. జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం అవినీతి కుంపటి అని టీడీపీ ఎప్పుడో చెప్పిందన్నారు. సోలార్ పవన్‌ని 11రూపాయలకి కూడా కొన్నారనిఅన్నారు. టెక్నాలజీ మారే కొద్ది ధరలు తగ్గుతూ వచ్చాయని ఆయన వివరించారు. 9వేల మెగా వాట్లకి రూ.1750 కోట్లు సరే ఇంకా అనేక సోలార్ సంస్థలకు పీపీఏలు చేశారని, వాళ్ళ దగ్గర ఎంత లంచం తీసుకున్నారో బయటకు తీయాలని ఆనం డిమాండ్ చేశారు. రూ. 20వేల కోట్ల రూపాయలు లంచం సోలార్ పవర్‌లో జగన్‌కి ముట్టిందని వివరించారు. జగన్ రాష్ట్రంలో ఎక్కడబడితే అక్కడ అవినీతి అలవాటు పడటం లంచాలకి మరకడం వల్ల పోలవరం లాంటి ప్రాజెక్టులు ఆగిపోయాయని ఆనం ఆవేదన వ్యక్తం చేశారు. కలియుగ దైవం వెంకటేశుడైనా జగన్‌మోహన్‌రెడ్డి అన్యాయం చేశాడు కాబట్టి అందుకే ఆ స్వామి అమెరికాలో జగన్‌పై కేసు పెట్టించాడని వెంకటరమణారెడ్డి ఉద్ఘా టించారు. మన భారత దేశంలో లాగా అమెరికాలో చట్టాలు ఉండబోవని అక్కడ ఆరునెలల్లో తీర్పు వస్తుందని జగన్ అంటూ గుర్తు చేశాడు. అపార మైన జ్ఞానం కలిగిన రిటైర్డ్ జస్టిస్ సీవీ నాగార్జు నరెడ్డి ఎందుకు సంతకాలు పెట్టాల్సి వచ్చిందో అర్థం కావడం లేదన్నాడు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలకి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ న్యాయం చేయాలంటూ ఆనం విజ్ఞప్తి చేశాడు. త్వరగా జగన్‌ని ఈడ్చుకు వెళ్ళాలన్నారు. చంద్రబాబుని అన్యాయంగా అరెస్టు చేసి జైల్లో పెట్టి శునకానందం పొందిన జగన్‌కి అమెరికాలో శిక్ష తప్పదని త్వరలోనే దేవుడు సరైన శిక్ష వేయబోతున్నాడని అన్నారు. ఈ అభియోగాలు తేలేవరకు జగన్ వైసీపీ అధ్యక్షుడుగా వైదొలగాలని వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశాడు. జగన్‌కి అసెంబ్లీకి వచ్చే అర్హత కూడాలేదన్నారు. జగన్ కేసులకి 11ఏళ్ళు అయ్యిందని, సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ చొరువ తీసుకుని ఆ కేసుల వ్యవహారంలో వేగం పెంచి వెంటనే శిక్షించి, రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు : ఎమ్మెల్యే




**కందుకూరు, నవంబర్ 24, ప్రభాతవార్త** గూడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు యాదవ్ కార్పొరేషన్ డైరక్టర్‌గా నియమితులైన సందర్భంగా ఆదివారం కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ సామావేశాల తర్వాత నియోజకవర్గానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి జనిగర్ల నాగరాజు శాలువాతో ఘనంగా సత్కరించి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇంటూరినాగేశ్వరరావు మాట్లాడుతూ కష్టపడిన ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీలో గుర్తింపు ఉంటుందని, పార్టీ ఎల్లప్పుడు బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని తెలిపారు. జనిగర్ల నాగరాజుకు యాదవ కార్పొరేషన్ డైరక్టర్‌గా రావడంతో తెలుగుదేశం పార్టీ బీసీలకు మంచి గుర్తింపు ఉంటుందని రుజువైందని తెలిపారు. గుడ్లూరు మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను అందరిని సమన్వయం చేసుకుంటూ తెలుగుదేశం పార్టీకి గత ఎన్నికల్లో మెజార్టీ వచ్చేలా నాగరాజు పని చేశాడని తెలిపారు. నియోజకవర్గంనా విజయం కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు. నియోజకవర్గంలో ఎక్కువగా ఉండే బడుగు, బలహీన వర్గాలకు గత వైసీపీ ప్రభుత్వంలో ఎటువంటి గుర్తింపు రాలేదని విమర్శించారు. కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో ఎప్పుడుబడుగు,బలహీన వర్గాలకు మంచి గుర్తింపు ఉంటుందని గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు మార్కెటింగ్ యార్డు చైర్మన్ పదవి, మాలకొండ ట్రస్టు బోర్డు చైర్మన్ పదవి ఇచ్చారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు, యాదవ కార్పొరేషన్ డైరక్టర్ నియమితులైన నాగరాజు మాట్లాడుతూ ముందుగా నాకు ఈ పదవి రావడానికి కారణమైన యంగ్ అండ్ డైనమిక్ లీడర్ ఇంటూరి నాగేశ్వరరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీలో నాకు ఇంత గుర్తింపు రావడానికి కారణమైన గుడ్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియ జేశారు. తెలుగుదేశం పార్టీలో బీసీలకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని, నాకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు .గత ఎన్నికల్లో గుడ్లూరు మండలంలో తెలుగుదేశం పార్టీకి భారీ మెజార్టీ రావడానికి ఇంటూరి నాగేశ్వరరావుని ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంలో మండల పార్టీ అధ్యక్షులు పని చేయటం చాలా ఆనందానిచ్చిందని నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, పార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు, చెరుకూరి సూర్యనారాయణ, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, పట్టణ, మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా పోలీసుల స్పెషల్ డ్రైవ్



**నెల్లూరు క్రైమ్, నవంబర్ 24, ప్రభాతవార్త :** జిల్లాలో అక్రమ రవాణా, అసాంఘీక కార్యకలాపాలు అడ్డుకట్ట వేసేందుకు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాలతో శనివారం అర్ధరాత్రి పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అన్ని కూడళ్ళు, హైవే ప్రవేశ నిష్క్రమణ ప్రాంతాలలో విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు. క్షుణ్ణంగా వాహనాలు చేసి తనిఖీ చేసి, నేరపూరిత కార్యక్రమాలు జరగకుండా, అక్రమ రవాణా అడ్డుకట్టకు ముమ్మరంగా చర్యలు తీసుకున్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలని, లైసెన్స్ లేని, మద్యం సేవించి వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్ వంటి వారిపై చర్యలు తప్పవని ఇతనికి ద్వారా పోలీస్ శాఖ వెల్లడి చేసినట్లయింది. జాతీయ రహదారులపై రాంగ్ రూట్‌లలో వెళ్ళవద్దని, గమ్యాలకు క్షేమంగా చేరాలని, ఇతరులకు, తమకు ప్రాణనష్టం జరగకుండా తమ ప్రాణాలను రక్షించుకోవాలని ఎస్పీ ఈ సందర్భంగా సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విజబుల్ పోలీసింగ్ ముమ్మరం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీల్లో జిల్లా వ్యాప్తంగా ఓపెన్ డ్రింకింగ్ 29 మందిపై 29 కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ 19 మందిపై కేసులు, ఎం వి యాక్ట్ కేసులు 227 నమోదు చేసి రూ.1,16,635లు విధించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

# కార్పొరేషన్లో మార్పు మొదలైంది

- నేనే గొప్ప అన్న అధికారులకు దిమ్మదిరిగేలా శానిటేషన్ ఆర్డర్
- ఆర్.ఓ.ల పనితనం ఇక శానిటేషన్ పైనే
- అధికారులకు వార్డుల కేటాయింపు ప్రక్రియ పూర్తి



**నెల్లూరు కార్పొరేషన్, నవంబర్ 24, ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ అంతర్గత బదిలీలలో భాగంగా ఆరోగ్య శాఖ విభాగం ఇంచార్జ్ శానిటరీ సూపర్వైజర్లుగా బదిలీ అయిన ఇద్దరు రెవెన్యూ అధికారులు, వి.రాజేశ్వరి ఎస్.ఏ.సమద్ లకు వార్డులను కేటాయిస్తే కమిషనర్ సూర్య తేజ ఉత్తర్వులను శనివారం జారీ చేశారు. ఉత్తర్వుల మేరకు శానటరీ సూపర్వైజర్ గా ఉన్న డి.వెంకటేశ్వర్లుకు 23 నుంచి 33 వరకు, సానిటరీ సూపర్వైజర్ ఇన్చార్జిగా ఉన్న వి.నరసింహా రావుకు 12 నుంచి 22 వరకు శానిటరీ సూపర్వైజర్ ఇన్చార్జిగా ఉన్న కే.వెంకట శేషయ్యకు 34 నుంచి 44 వరకు, ఎస్.ఏ.సమద్ కు 45 నుంచి 54 వరకు, వి.రాజేశ్వరికి ఒకటి నుంచి 11 వరకు వార్డులను కేటాయించారు. శానిటరీ సూపర్వైజర్ ఇన్చార్జిగా ఉన్న ఎన్.సురేంద్రనాద్‌ను శానిటరీ ఇన్స్పెక్టర్ గా బదిలీ చేశారు. వీరితోపాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ల నుంచి ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్లుగా బదిలీ అయిన సి.హెచ్.కృష్ణంరాజుకు 21నుంచి 24వరకు ,కె.కృ పాకర్ రావుకు 13 నుంచి 16 వరకు, ఐ.చిన్న బాబుకు 25 నుంచి 28 వరకు వార్డులను కేటాయించారు. హెల్త్ అసిస్టెంట్ల నుంచి ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ లుగా బదిలీ అయిన ఎస్.శ్రీనివాసులకు 51 నుంచి 54 వరకు, వై.శ్రీనివాసులకు 5నుంచి 8వరకు, పి.ఆశీర్వాదం కు 33 నుంచి 35 వరకు వార్డులను కేటాయించారు. ముగ్గురు శానిటరీ సెక్రటరీలను శానిటరీ ఇన్స్పెక్టర్లుగా బదిలీ చేశారు. వారిలో డి.ప్రవల్లికకు 37 నుంచి 40 వరకు, వి.ఆశేక్ కు 46 నుంచి 50 వరకు, డి.ప్రశాంతికి 17 నుంచి 20 వరకు వార్డులను కేటాయించారు. పరిపాలన సౌలభ్యం కోసం జరిగిన బదిలీ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన వార్డులను, విధులను స్వీకరించి బాధ్యతగా కర్తవ్యాలను నెరవేర్చాలని కమిషనర్ ఆకాంక్షించారు.

## ఇకనైనా మారండి.. మీ బతుకులు మార్చుకోండి



**కోవూరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లుగా, అనుమానితులుగా, కేడీలుగా వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న వ్యక్తులకు ఆదివారం పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఎస్సై రంగనాథ్ గౌడ్ కౌన్సిలింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లుగా, అనుమానితులుగా వివిధ కేసుల్లో ఉన్న వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అటువంటి వారు పాత జీవితానికి స్వస్తి చెప్పి తమ తీరు మార్చుకుని సమాజంలో కలిసిపోవాలని ఈ సందర్భంగా ఆయన వారికి సూచించారు. ఇటువంటి వారు దౌర్జన్యాలకు, గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## కొనసాగుతున్న అయ్యప్పల అన్నదానం



**కోవూరు, నవంబం24 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ నాగవరపమ్మ దేవస్థానంలో హరిహరపుత్ర సమాజం ఆధ్వర్యంలో గత 10 సంవత్సరాలకు పైగా ఈ కార్తీక మాసంలో అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని హరిహరపుత్ర సమాజం ఆధ్వర్యంలో నిర్వాహకులు మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతూనే ఉన్నారు. దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనసాగిస్తున్నారు. ప్రతి రోజూ 200 నుంచి 300 పైగా స్వాములకు ఈ దేవస్థానంలో అన్నదాన కార్యక్రమాన్ని చేస్తున్నారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా వసంత స్వామి , వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## గురుకుల పాఠశాల విద్యార్థినికి పాముకాటు

**బిట్రగుంట, నవంబర్24 ప్రభాతవార్త :** బోగోలుమండలం కప్పరాళ్లతిప్ప సాంఘికసంక్షేమ గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినికి శనివారం పాముకాటుకు గురైనట్లు ఉపాధ్యాయులు తెలిపారు. 10వ తరగతి చదువుతున్న కె.పల్లవి తన గదిలోఉన్నపుడు ఈ సంఘటన జరిగినట్లు వారు వివరించారు. పాముకాటుకు గురికాగానే విద్యార్థినిని నెల్లూరు ప్రభుత్వఆసుపత్రికి వైద్యచికిత్స నిమిత్తం తరలించామని ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వారు పేర్కొన్నారు.

## సహచట్టానికి 19ఏళ్లు



**కావలిరూరల్, నవంబర్24 ప్రభాతవార్త :** సమాచారహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలుచేసి అవినీతిని నియంత్రించాలని లోక్‌సత్తా ఉద్యమసంస్థ రాష్ట్రకమిటి సభ్యులు యం.మాలకొండారెడ్డి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో సొమ్ము ప్రజలదని పాలనాసమాచారహక్కు ప్రజల ప్రాథమికహక్కు అని పోరాడిసాధించుకున్నారని తెలియచేశారు. 2005లో కేంద్రప్రభుత్వం ఈ సహచట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఈ చట్టం అమలుచేసి 19సంవత్సరాలు అయిందని తెలిపారు. ఈ సహచట్టం ప్రకారం సెక్షన్-4, 1బి ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయదగ్గర 17అంశాల సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని తెలియచేశారు. అడిగిన సమాచారాన్ని పౌరులకు 30రోజుల్లో ఇవ్వాలని తెలిపారు. నిర్లక్ష్యం చేసినా, జాప్యం చేసినా 250రూపాయల నుండి 25వేలరూపాయలవరకు అపరాధరుసుము వేయవచ్చునని తెలియచేశారు. ఈ చట్టం అమలుజరపడం వలన పరిపాలనలో పారదర్శకత్వం ఏర్పడి అవినీతిని నియంత్రించి ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని తెలియచేశారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు, పౌరసంస్థలు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించి పటిష్టంగా అమలుచేయాలని కోరారు.

## పశువైద్యాధికారి లేక ఇక్కట్లు

**బిట్రగుంట,నవంబర్ 24,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన బోగోలు లో పశువైద్యశాలలో పశువైద్యాధికారి లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు.ఈ వైద్యశాల పరిధిలో ఉండే గ్రామాలలో మూగజీవుల పోశనపై రైతులు ఆధారపడి జీవిస్తున్నారు.గత కొంత కాలంగా పశువైద్యాధికారి పోశకను ప్రభుత్వం బర్తి చేయకపోవడంతో రైతుల బాధాలు వర్ణణాతీతంగా ఉన్నాయి.వేల రూపాయలు విలువ చేసే గేదలు వైద్యంలేక మృత్యువాత పడుతున్నాయి దీంతో రైతులు తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఆందోళన చెందుతున్నారు మండలంలోని ఇతర గ్రామాల్లో ఉన్న పశువైద్యశాలల్లో వైద్యులు ఉన్నప్పటికి మందులు తాము కొనుక్కోని చూపించుకోవాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు.ఇకనైన జిల్లా పశు సమవర్ధక శాఖ అధికారులు స్పందించి గ్రామాల్లో రైతులకు అందుబాటులో మూగజీవాలకు వైద్యం సక్రమంగా అందేలా చూడాలని వారు కోరుతున్నారు.

## దోమల నివారణకు ఫాగింగ్ కార్యక్రమం



**ఉలవపాడు, నవంబర్ 24, ప్రభాతవార్త :** ఉలవపాడు గ్రామ పంచాయతీ, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో దోమల నివారణలో భాగంగా ఫాగింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆదివారం నుండి మొదలు పంచాయతీ మొత్తం ఫాగింగ్ నిర్వహిస్తామని పంచాయతీ సర్పంచ్ మానికల నాగలక్ష్మీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్త ఎండీ అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇంటూరిని కలిసిన మండల సమైక్య అధ్యక్షురాలు, కోశాధికారి



**ఉలవపాడు, నవంబర్ 24, ప్రభాతవార్త :** కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును స్థానిక నాయకులతో కలిసి ఉలవపాడు మండల సమైక్య అధ్యక్షురాలుగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ మర్యాదపూర్వకంగా కలిసిన ఉలవపాడు మండల సమైక్య అధ్యక్షురాలు ధన్యాసి విమలమ్మ, కోశాధికారి పసుపులేటి పద్మ.

## కావలి 'ఐఎంఏ'కి మూడు అవార్డులు




**కావలి, నవంబర్24 ప్రభాతవార్త :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ 66వ వార్షికోత్సవ అవార్డుల ప్రధానోత్సవం గుంటూరులో జరిగింది. ఈ ప్రధానోత్సవంలో జాతీయ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అశోకన్, కార్యదర్శి డాక్టర్ అనిల్‌కుమార్, జె.నాయక్‌ల చేతులమీదుగా కావలి ఐఎంఎ బాధ్యులు మూడు అవార్డులను అందుకున్నారు. "ఉత్తమ బ్రాంచ్, ఉత్తమ కార్యదర్శి డాక్టర్ గోపి, ఉత్తమ సమాజసేవ"ల పేరుతో ఈ అవార్డులను కావలి ఐఎంఏకి అందచేశారు. కావలి ఐఎంఎ అధ్యక్షులు, ఏరియా వైద్యశాల మాజీ సూపరిండెంట్, ప్రముఖ గుండెవ్యాధుల నిపుణులు డాక్టర్ కామంచి సుబ్బారావు, కార్యదర్శి డాక్టర్ వి.గోపి, ట్రెజరర్ డాక్టర్ పామూరు శివప్రసాద్‌లు ఈ అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా కావలి ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ కామంచి సుబ్బారావు మాట్లాడారు. కావలి ఐఎంఎ చిన్నబ్రాంచ్ అయినప్పటికి ఉత్తమప్రదర్శన, సేవాభావములో కలిగిఉందని తెలిపారు. ఈ మూడు అవార్డులు రావడానికి ముఖ్యకారణం కావలి ఐఎంఎ కుటుంబసభ్యుల సహకారమేనన్నారు. సహకరించిన కావలి ఐఎంఎ కుటుంబసభ్యులకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. కావలి సేవాసంఘాలతో మమేకమై రక్తదాన శిబిరాన్ని ఎంతో అద్భుతంగా నిర్వహించి అందరి ప్రశంశలు అందుకోవడం జరిగిందని డాక్టర్ కామంచి గుర్తుచేశారు.

## బలిజ భవన్ భరోసా ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**నెల్లూరు అర్బన్, నవంబర్ 24, ప్రభాతవార్త :** బలిజ భవన్ భరోసా క్రింద 4వ విడత కార్యక్రమం ఆదివారం బాలాజీ నగర్‌లోని బలిజ భవన్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరు నిరుపేద బలిజ కుటుంబాలకు అమృత కలశం పేరుతో బియ్యం, ఫల సరుకులు వస్తు రూపంలో సహాయం చేయడం జరిగింది. పిట్యూటరీ వ్యాధితో బాధపడుతున్న విష్ణు, శివ, మనోహర్ కుటుంబం ఆర్థిక ఇబ్బంది పడుతున్నారు. కనుక వైద్య ఖర్చుల నిమ్మితం 6000 ఆర్థిక భరోసా కింద అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బలిజ భవన్ కార్య నిర్వాహకులు డివిఎస్ గిరి, చాట్ల నరసింహారావు, కొట్టే రామ్మూర్తి రావు హనుమంతరావు ,ఆర్ఆర్ ఎస్ ప్రసాద్, లక్కాకుల పెంచలయ్య, బలిజ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో అయ్యప్ప ఆలయ పనులు



**విడవలూరు, నవంబర్24, ప్రభాతవార్త :** స్థానిక మండలం చౌకచర్ల పంచాయితీ తుమ్మగుంట గ్రామంలో వెలసియున్న శ్రీ గురునాథ అయ్యప్ప స్వామి ఆలయం మౌలిక సదుపాయాల కొరత ఉండడంతో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్పందించి సుమారు మూడు లక్షలతో పనులు ప్రారంభించినట్లు టిడిపి మండల పార్టీ ఇన్చార్జి అడపాల శ్రీధర్ రెడ్డితెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరుగుదొడ్లు, ప్లాట్ ఫామ్, మరమ్మతులు వేగవంతంగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

## ఘనంగా యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు



**మర్రిపాడు,నవంబర్24ప్రభాతవార్త:** మర్రిపాడు మండల యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను మండల కేంద్రంలోని యుటిఎఫ్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్‌లో బాధ్యతలు వహించి రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ యుటిఎఫ్ సంఘం సామాజిక స్పృహ, సామాజిక బాధ్యతతో విద్యాభివృద్ధికి పాటుపడుతూ ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, ఉపాధ్యాయ సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేస్తుందన్నారు. అనంతరం నూతన మండల శాఖను ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా పి.విజయభాస్కర్, ప్రధాన కార్యదర్శిగా కె.సుధాకర్, కోశాధికారిగా ఎస్.వెంకటయ్య, మహిళా కార్యదర్శిగా టి.అనూషాలను ఏకగ్రీవంగా ఎను న్నకున్నారు. ఈ ఎన్నికకు ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి హెచ్.మోహన్‌ప్రసాద్, పరిశీలకులుగా జిల్లా ఎస్‌డబ్ల్యుఎస్ డైరెక్టర్ షేక్ నాయబ్ వ్యవహరించారు. సీనియర్ నాయకుడు జి.సుబ్బారాయుడు ఆధ్వర్యంలో మహాసభలకు వచ్చిన వారికి భోజనం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ , వామపక్షాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షం వస్తే మా పరిస్థితి ఇంతే !



**బిట్రగుంట,నవంబర్ 24 , ప్రభాతవార్త:** బోగోలు మండలం కప్పరాళ్ళతిప్ప రామాపురం గిరిజన కాలనీలో వర్షం వస్తే కాలనీ చుట్టు వర్షపు నీరుతో జలదిగ్బంధనం లో త్రీవ ఇబ్బందులు గిరిజనలు పేర్కొంటు న్నారు.మండల కార్యాలయాలకు కోట వేటు దూరం లో ఉన్న గిరిజన కాలని దుస్థితి గురించి పలు మార్లు ప్రజా ప్రతినిధుల,అధికారులకు విజ్ఞప్తి చేసిన ఫలితం లేదని వారు ఆవేదన చెందుతున్నారు తమ కాలనీ చుట్టు రియలస్టేట్ వ్యాపారులు వారి వ్యాపారాల కోసం ఎత్తు చేసుకోవడంతో వర్షపు నీరు అంతా పల్లపు ప్రాంతాలు ముంచేత్తుతున్నాయని ఆందోళన చెందుతున్నారు.ఇకనైన అధికారులు పరిశీలించి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## 27న విలువిద్య జట్ల ఎంపికలు

**నెల్లూరు,నవంబరు24 ప్రభాతవార్త-విద్య :** డిసెంబరు 3నుండి 5 వరకు విజయవాడలోని వాతవాహన కాలేజీలో నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 31వ ఎన్‌టిపిసి సీనియర్ ఇండియన్ రౌండు , 44వ ఎన్‌టిపిసి సీనియర్ రికర్వ్ రౌండు, 20వ ఎన్‌టిపిసి సీనియర్ కాంఫౌండ్ రౌండు , స్త్రీ ,పురుషుల ఆర్చరీచాంఫియన్ షిప్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపికలను ఈనెల 27న బుధవారం నగరంలోని స్థానిక ఎస్సీ సుబ్బారెడ్డి క్రీడాప్రాంణంలో నిర్వహించనున్నామని జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్ష్య,కార్యదర్శులు పల్లంరెడ్డి శ్రీహర్ష, పావురాల వేణులు ఆదివారం ఓ ప్రకటలో పేర్కొన్నారు. ఈ ఎంపికల్లో పాల్గొన దలచిన వారు 9441955334 కు కాల్ చేయ్యాలని వారు కోరారు.

## నిరుపయోగమైన సీఎస్ఆర్ నిధులు

**- పనిచేయని రెండు వాటర్ ఫ్యూరిఫైర్‌లు**



**కోవూరు, నవంబం24 ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లాలో గతంలో కలెక్టర్‌గా పనిచేసిన చక్రధర్ బాబు సీఎస్ఆర్ నిధుల ద్వారా కోవూరు మండలంలోని బీసీ బాలికల వసతి గృహానికి , కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి ఒక్కొక్కటి 50 వేలకు పైగా విలువ చేసే రెండు వాటర్ ఫ్యూరిఫైర్‌లను అందించేలా తగు చర్యలు తీసుకున్నారు. కేవలం కొద్ది రోజులు మాత్రమే పనిచేసిన ఈ వాటర్ ఫ్యూరిఫైర్‌లు అనంతరం మరమ్మతులకు గురయ్యాయి. ఇప్పటికే ఈ బీసీ వసతి గృహంలో గానీ, సామాజిక ఆరోగ్య కేంద్రంలోగానీ ఎంతో డబ్బు ఖర్చు చేసి మరమ్మతులు చేపట్టినా మరలా అవి సక్రమంగా పనిచేస్తున్న దాఖలాలు లేవు. దీంతో సామాజిక ఆరోగ్య కేంద్రానికి ప్రతి రోజూ 200 నుంచి 400 రూపాయలు ఖర్చు చేసి వాటర్ క్యాన్‌లను తీసుకువచ్చి రోగులకు సురక్షిత నీరు అందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సీఎస్ఆర్ నిధులతో తెచ్చిన ఈ వాటర్ ఫ్యూరిఫైర్‌లను సంబంధిత కంపెనీల ద్వారా మరమ్మతులు చేయించి అవి వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని బాలికల తల్లిదండ్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులు కోరుతున్నారు.

## నెల్లూరు జిల్లా యాదవ వనభోజన మహోత్సవం

**నెల్లూరు, నవంబర్ 24, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా యాదవ వనభోజన మహోత్సవం నెల్లూరు జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు బొమ్మి నాగకిషోర్ యాదవ్ అధ్యక్షతన ఒక పండుగ వాతావరణంలో నెల్లూరు జిల్లా యాదవ భవన ప్రాంగణంలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మొదట జ్యోతి ప్రజ్వలన చేసి కృష్ణభగవానునికి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు యాదవ్ పాల్గొని ప్రసంగించారు. పది కోట్ల రూపాయల వ్యయంతో నిర్మింపబడుతున్న యాదవ భవనంలో విద్యార్థులకు వసతి, యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఎంటర్ పెన్యూర్ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్, స్కిల్ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ అలాగే కళ్యాణ్ మండపం, మినీ ఫంక్షన్ హాల్ వంటివి నిర్మింపబడుతున్నాయని తెలిపారు. ప్రతి యాదవుడు తన వంతుగా సహాయ సహకారాలు అందింది యాదవ భవన నిర్మాణంలోభాగస్వాములు కావాలని కోరారు. అందరి సహకారంతో యాదవ భవనాన్ని త్వరితగతిన పూర్తి చేసుకుని విద్యార్థులకు, యువతకు చేయూతగా ఉండాలని ట్రస్టు సభ్యులను కోరారు. నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూపకుమార్ యాదవ్ మాట్లాడుతూ మనం నిర్మించచున్న ఈ యాదవ భవన్ ప్రతి యాదవ్ యువత భవిత నిర్మాణంలో వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో పారిశ్రామిక వేత్తలుగా ఉద్యోగస్తులుగా వివిధ రంగాల్లో యువత భవితలో సహాయ సహకారాలు అందించి వారి అభివృద్ధికి తోడ్పాటుగా నిలవాలని యాదవ్ భవన్ కమిటీ ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు. యాదవ్ భవన్ నిర్మాణంలో తన వంతు కృషిసి అందిస్తానని తెలిపారు. డాక్టర్ పిట్టి మల్లిఖార్జున యాదవ్ యాదవ భవన్‌లో నిర్మించనున్న యాదవ్ హాస్టల్ కళ్యాణ మండపం, సమావేశ మందిరం యాదవ యువత కోసం తలపెట్టిన కార్యక్రమంగా అభివర్ణించారు. యువత భవిష్యత్తుకు ఈ కార్యక్రమం ఎన్నో విధాలుగా ఉపయోగపడనుందని అన్నారు. బీద గిరి యాదవ్ మాట్లాడుతూ యాదవ భవన్ నిర్మాణంలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. అనంతరం యాదవ భవన ట్రస్టు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యాదవ ప్రముఖులు ఆల్ఫా కంపెనీ అధినేత దూడల సుధాకర్ యాదవ్, గిలక నరేంద్ర యాదవ్, కృష్ణారావు యాదవ్, గుండుపల్లి భరత్ కుమార్ యాదవ్, జెనిగర్ల మహేంద్ర యాదవ్, యేపా ఫౌండర్ గౌరవ అధ్యక్షులు మధుసూదన్, డాక్టర్ పి.విజయ్ కుమార్ యాదవ్, విజయ కేర్ హాస్పిటల్స్, మాజీ ఏఎంసీ చైర్మన్ దేవరాయల సుబ్రహ్మణ్యం యాదవ్, కావాలి మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ల శ్రీనివాస్ కిరణ్ యాదవ్, ఎనెల్ హాస్పిటల్స్ అధినేత కుంకాల దశరథ నాగేంద్ర, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి బొమ్మి సురేంద్ర యాదవ్, బీసీ సంఘ జిల్లా అధ్యక్షులు పలమాల శ్రీహరి యాదవ్, సీహెచ్ హరిబాబు యాదవ్, మన్నారపు రవి కుమార్ యాదవ్, సూళ్లూరుపేట, పలువురు పారిశ్రామిక వేత్తలు, టీచర్లు, లాయర్లు, డాక్టర్లు, ట్రస్టు సభ్యులు అనంగి రమణయ్య, రాయి రమణయ్య, కాంజీవరం నాగేంద్ర, చిల్లూరు వెంకటరమణయ్య, ఉడతా శ్రీహరి యాదవ్, బండి శ్యాంప్రసాద్ యాదవ్, చెవుల రామచంద్రయ్య, కండే రాజేంద్ర, చికుర్తి రవీంద్రబాబు, చల్ల యానాదయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గూడ్లూరు పంచాయతీలో పారిశుధ్య చర్యలు



**గుడ్లూరు, నవంబర్ 24, ప్రభాతవార్త :** మండలంలోని గ్రామ పంచాయతీలో సర్పంచ్ శంకర్ ఆధ్వర్యంలో రహదారులకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు, కంప చిట్లు పెరిగి బాటసారులకు, వాహన దారులకు, బస్సు ప్రయాణానికి ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని జంగిల్ క్లియరెన్స్ చేపట్టారు. గుడ్లూరు గ్రామంలోని సినిమా హాల్ సెంటర్ వద్ద నుండి చెమిడితిపాడు డొంక రోడ్డు వరకు ఉన్న జంగిల్‌ను సర్పంచ్ శంకర్ ఆధ్వర్యంలో తొలగించడం జరిగింది. అదే విధంగా మండలంలోని అన్ని వాటర్ ట్యాంకులు శుభ్రం చేయించారు. గుడ్లూరు వన్ పరిధిలో ఉన్న గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంకును శుభ్రం చేయించి క్లోరినేషన్ చేయించాఉ. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు, తాగునీటి ద్వారా ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య ఆరోగ్య శాఖ వారిచే అన్ని గ్రామ పంచాయతీలకు సరఫరా చేయబడిన క్లోరిన్ టాబ్లెట్లను వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సహాయంతో ఇంటింటికి పంపిణీ చేయబడుతుందని, గృహస్తులు అందరూ వారు తాగే నీటిలో నిండు బిందెలో ఒక క్లోరిన్ టాబ్లెట్ వేసుకుని కుటుంబంలోని వారందరూ ఉపయోగించుకోవడంవలన తాగునీటి ద్వారా సంక్రమించే వ్యాధులను అరికట్టవచ్చన్నారు. ఫాగింగ్ చేపట్టారు.

## త్రైత సిద్దాంత భగవద్గీత ప్రచారం



**లింగసముద్రం, నవంబర్ 24, ప్రభాతవార్త :** కార్తీకమాసం సోమవారంలను పురష్కరించుకుని త్రైత సిద్దాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక దుత్తలూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈరోజు నెల్లూరు జిల్లా లింగ సముద్రం మండలంలోని వెంగళాపురం ఎర్రారెడ్డిపాలెం గ్రామాల్లో త్రైత సిద్దాంత భగవద్గీత ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్తీక మాసంలో దీపాలు, వెలిగించడం, అందులోని జ్ఞానం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. సోమవారం ఆత్మజ్ఞానం తెలుసుకోవడం మంచిదన్నారు ఈ కార్యక్రమంలో త్రైత సిద్దాంతం ప్రబోధ సేవా సమితి దుత్తలూరు అధ్యక్షులు, సభ్యులు జి.ప్రసాద్, జి.సుధాకర్, కే.వెంకటేశ్వర్లు, జి.పెంచలరత్నం, కే.నరసింహులు, ఎం.నాగమ్మ, డి.మధు, ఎస్.ప్రేమ్‌కుమార్, టి.మాలకొండారెడ్డి, ఎం.పెద్దకొండారెడ్డి, సీహెచ్ మధుసూదన్‌రావులు పాల్గొన్నారు.

## విద్యుత్‌కి అంతరాయం

**నెల్లూరు, నవంబర్ 24, ప్రభాతవార్త-వైద్యం :** నగరంలోని 33/11 కేవీ రాజేంద్రనగర్ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ పుట్ట ఎస్టేట్ ఫీడర్ 11 కేవీ వాకర్స్ రోడ్ ఫడర్‌ల నందు కొత్త ఏబీ స్విచ్లు ఏర్పాటు కారణంగా పుట్ట ఎస్టేట్, మనుమసిద్ధి నగర్, వాకర్స్ రోడ్డు, పరమేశ్వరి నగర్ పరిసర ప్రాంతాల్లో సోమవారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని నెల్లూరు టౌన్ డివిజన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.శ్రీధర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నాడు.

## గ్రంధాలయంలో చదవడం మాకిష్టం



**ఉలవపాడు, నవంబర్ 24, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలం ఉలవపాడు గ్రంధాలయ శాఖ నందు ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఆదివారం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్లు గ్రంధాలయ పాలకుడు దాసరి కోటేశ్వరరావు తెలిపారు. అనంతరం పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి అందులో భాగంగా క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. అలాగే ఉలవపాడు గ్రంధాలయానికి అనుబంధంగా ఉన్న చాకిచెర్ల గ్రంధాలయంలో కూడా చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని లైబ్రేరియన్ రాణమ్మ నిర్వహించడం జరిగింది.

## పినాకిని సత్యాగ్రహ ఆశ్రమంలో సర్వమత ప్రార్ధనలు




**ఇందుకూరుపేట, నవంబర్ 24,ప్రభాతవార్త :** మండలంలోని పల్లిపాడు పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో కోకన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో సర్వమత ప్రార్ధన జరిగాయి. ఇందుకూరుపేట మండలం పల్లిపాడు గ్రామం నెల్లూరు జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ మన్నెం చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం కార్తీక వన భోజన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా నెల్లూరు జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్, రెడ్ క్రాస్ ఏఆర్‌వి కన్వీనర్ బిరుదువోలు వెంకిరెడ్డి, ఆశ్రమ కమిటీ సభ్యులు గంపల మందులు మహాత్మాగాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రం, పూల మాల అదే విధంగా ఆశ్రమ స్థలదాత పొనక కనకమ్మ విగ్రహానికి పట్టు వస్త్రం, పూలమాల సమర్పించారు. ఉసిరి చెట్టు కింద శివుని లింగం ప్రతిష్టించి అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలు అదే విధంగా కల్చరల్ ప్రోగ్రా భరతనాట్యం ఇతర కార్యక్రమాలు జరిగాయి. అనంతరం భోజన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆశ్రమ కమిటీ సభ్యులు గణేశం, సుమంత్‌రెడ్డి, నేదురుమల్లి సుబ్బారెడ్డి, సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డిఆర్ గొప్పమానవతావాది



**కావలిరూరల్, నవంబర్24 ప్రభాతవార్త :** విశ్వోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డిఆర్ గొప్ప మానవతావాది అని కావలిమండల విద్యాశాఖ అధికారులు బండి గోవిందయ్య, సిహెచ్.వెంకటసుబ్బయ్య తెలియచేశారు. డిఆర్ విశ్వోదయ సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం కావలి వెంగళరావునగర్‌లోని కార్యాలయంలో డిఆర్ పేరుమీద 60మంది నిరుపేద వృద్ధులకు 60వేలరూపాయల విలువచేసే పదికేజీల బియ్యం, వంటింటి సరుకులు పంపిణిచేయడం జరిగింది. ఈ పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాశాఖ అధికారులు బండి గోవిందయ్య, సిహెచ్.వెంకటసుబ్బయ్యలు పాల్గొని మాట్లాడారు. మన ప్రాంత డాక్టర్ బిఆర్‌అంబేద్కర్ డిఆర్ అని అణగారినవర్గాల దు:ఖ నివారణకు కళాశాలలు, హాస్టల్స్ నెలకొల్పిన మహావిద్యా ప్రదాత అని తెలియచేశారు. ఆయన ఉత్తమ మేధావిగా మానవరత్నంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ విద్యాసంస్థల రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, సేవాసమితి ఛైర్‌పర్సన్ దొడ్ల లక్ష్మి, డైరక్టర్ కూనం తాతిరెడ్డి, సభ్యులు నల్లూరు రామకృష్ణ, సతీష్‌సింగ్, యన్‌సిసి ఎయన్‌ఓ కిరణ్‌కుమార్, యన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

## పురపాలక ఉన్నతపాఠశాలనందు ఘనంగా ఎన్‌సిసి దినోత్సవం



**కావలిరూరల్, నవంబర్24 ప్రభాతవార్త :** కావలి వెంగళరావునగర్‌లోని శ్రీ పొట్టిశ్రీరాములు పురపాలక ఉన్నతపాఠశాలలోని 10 ఆంధ్రనావెల్ యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం యన్‌సిసి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హయ్యూల్ హయ్యూం అద్యక్షత వహించి యన్‌సిసి ఆవశ్యకతను తెలియచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల యస్‌యమ్‌సి ఛైర్‌పర్సన్ వై.కల్లయ్య పాల్గొని మాట్లాడారు. యన్‌సిసి ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవాటు అవుతుందని మంచి నడవడికతో శ్రద్ధగా చదువుకోవాలని తెలియయచేశారు. విశిష్ట అతిథి పట్టణ టిడిపి 18వ వార్డు ఇన్‌చార్జి శానం హరి మాట్లాడారు. యన్‌సిసి క్యాండెట్స్ ఏవిధంగా ఉన్నతస్థితికి రావలో తెలియచేశారు. గొప్పవ్యక్తులను ఆదర్శంగా తీసుకుని విజయం సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. యన్‌సిసి థర్డ్ ఆఫీసర్ తిప్పిరెడ్డికొండారెడ్డి మాట్లాడారు. యన్‌సిసి స్థాపన దినదినాభివృద్ధిచెందిన విధానమని ప్రపంచంలోనే ఒకపెద్ద గొప్పవ్యవస్థీకృత స్వచ్ఛంద ఆర్గనైజేషన్ అని యన్‌సిసి క్యాండెట్స్ ఏ విధంగా కుటుంబానికి, దేశానికి ఉపయోగపడాలో యన్‌సిసి నేర్పుతుందని తెలియచేశారు. దీనికి యన్‌సిసి ఒకమూల స్తంభం అని శ్రద్ధగా మంచి ప్రవర్తనతో దేశభక్తి కలిగిఉండాలని తెలియచేశారు. అనంతరం యన్‌సిసి క్యాండెట్స్‌కు 2022-24 బ్యాచ్‌కి చెందిన 'ఎ' సర్టిఫికెట్లను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల యస్‌యమ్‌సి వైస్‌ఛైర్‌పర్సన్ చల్లా శ్రీనివాసులు, జీవశాస్త్ర ఉపాధ్యాయులు కెయస్‌కె అంజాద్‌అలి, బోధనేతరసిబ్బంది మరియు యన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

## కృష్ణపట్నం పంచాయితీలో నిధుల దుర్వినియోగం పై విజిలెన్స్ ఎన్‌క్వైరీ చేయించండి



**ముత్తుకూరు, నవంబర్ 24, ప్రభాతవార్త :** గత ప్రభుత్వంలో కృష్ణపట్నం పంచాయితీలోని నిధుల దుర్వినియోగంపై విజిలెన్స్ ఎన్‌క్వైరీని చేయించాలని స్థానిక నాయకులు పలేకారి చిన్న అన్నారు. ఆదివారం మండలంలోని కృష్ణపట్నం పంచాయితీలోని బస్టాండు సెంటర్ వద్ద గ్రామస్తులతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో పంచాయితీలో పరిశ్రమలిచ్చిన నిధులను సుమారు 4 కోట్ల 50 లక్షల రూపాయిలు నిధులు పక్కదారి పట్టాయని ఆ నిధులను వైసిపి స్థానిక నాయకుడు, ఉప సర్పంచ్ కనుసంధులో జరిగాయని వాటిపై పూర్తి విచారణ చేపట్టాలని అన్నారు. ఇప్పటికే ఇద్దరు కార్యదర్శులు సస్పెండ్ అయ్యారని, దుర్వినియోగం అయిన నిధులను మళ్లీ రికవరీ చేయించాలని పంచాయితీ అభివృద్ధి కృషి చేయాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని కోరుతున్నామన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత పంచాయితీలో నిధులు ఒక్క రూపాయి కూడా లేదన్నారు. నిధులు లేక పంచాయితీలో ఎక్కడి సమస్యలు అలానే ఉన్నాయన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టి పంచాయితీ అభివృద్ధికి, పక్కదారి పట్టిన నిధులను రికవరీ చేయించాలని ఆయన కోరారు. అనంతరం రాగాల శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ బిపిసిఎల్ కంపెనీ యాజమాన్యం అనాధీనంగా సాగు చేస్తున్న గిరిజన భూములను దోచుకుని వారికి నష్టపరిహారం ఇవ్వకుండా 3 వేల రూపాయిలు డబ్బులు, ఒక బియ్యపు కట్ట ఇచ్చి చేతులు దులిపేసుకున్నారన్నారు. గిరిజనులకు కూడా బిపిసిఎల్ యాజమాన్యం నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కర్ణం వెంకటసుబ్బయ్య, రాగాల సురేష్, రాగాల మల్లి, పురిమి మహేష్, లేబూరు పోలయ్య, అక్కయ్యగారి మొలకయ్య, గుడి సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కోటి దీపోత్సవం ఏర్పాట్లు - ఈవో సిహెచ్ యానాదయ్య



**విడవలూరు, నవంబర్ 24, ప్రభాతవార్త :** మండల కేంద్రం శ్రీ గంగ కామాక్షి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తిక దీప మహోత్సవంలో భాగంగా కోటి దీపోత్సవ కార్యక్రమం కార్తీక చివరి సోమవారం వైభవంగా జరుగనున్నట్లు ఆలయ నిర్వహణ అధికారి సిహెచ్ యానాదయ్య తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలతో పాటు క్యూలైన్ ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రజలు హాజరై స్వామి అమ్మ వార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## నేడు కరెంటు సరఫరా నిలిపివేత-ఏఈ మధుబాబు

**వలేటివారిపాలెం నవంబరు 24, ప్రభాతవార్త :** మండలంలోని అయ్యవారిపల్లె గ్రామంలో ఈనెల 25న అనగా సోమవారం ఉదయం 9గం॥ నుంచి మధ్యాహ్నం 2గం॥ల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ టి మధుబాబు తెలిపారు.గ్రామంలో జరుగుతున్న నేషనల్ హైవే 167బి పనుల దృష్ట్యా రోడ్డుకి ఇరువైపుల గల 11కెవి లైన్‌లు మార్చే ప్రక్రియలో బాగంగా లో సరఫరా నిలిపేస్తున్నట్లు వివరించారు.ఇందుకు సహకరించాల్సిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

# పశుగణన వలన రైతులకు అనేక ఉపయోగాలు



**కోవూరు, నవంబం24 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ ఐదేళ్లకు ఒకసారి నిర్వహించే పశుగణన కార్యక్రమానికి రైతులు పూర్తిస్థాయిలో సహకరించాల్సిన అవసరం ఉందని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. స్థానిక శాంతినగర్‌లో ఉన్న కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కోవూరు పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ పరిధిలోని కోవూరు, విడవలూరు మండలాల్లో జరుగుతున్న పశుగణనకు ఆయా గ్రామాల్లోని రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. దీని వలన రైతులకు ఎన్నో ఉపయోగాలు కూడా ఉన్నాయన్నారు. ప్రభుత్వాలు పశు సంవర్ధక శాఖ విడుదల చేసే పథకాలు అర్హత కలిగిన పాడి రైతులకు అందేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ పశుగణన సర్వే చేపట్టే ఎన్యుమరేటర్లకు రైతులు సహకరించి పూర్తి సమాచారాన్ని అందించాలన్నారు. వారి దగ్గర గేదెలు, ఆవులు, పశువులు, కోళ్లు, గొర్రెలు, మేకలతో పాటు ఇతరత్రా ఎటువంటి జంతువులు ఉన్నా సర్వేకు వచ్చిన వారికి సమాచారం ఇవ్వాలన్నారు. ప్రస్తుతం కోవూరు మండలానికి సంబంధించి 22123 గృహాలకు సర్వే చేయాల్సి ఉండగా. ఇప్పటివరకు 2750 గృహాలకు ఈ సర్వే చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా విడవలూరుకు సంబంధించి 14079 గృహాలకు గానూ ఇప్పటివరకు 2537 గృహాలకు ఈ గణన చేపట్టడం జరిగిందన్నారు.

# కులమతాలకు అతీతంగా అయ్యప్ప స్వాములకు భిక్ష

**కోవూరు, నవంబం24 ప్రభాతవార్త :** కోవూరు మండల పరిధిలోని పడుగుపాడు పంచాయతీ నేతాజీనగర్‌లో ఉన్న రామాలయంలో కులమతాలకు అతీతంగా ముస్లిం సోదరులు మసీదు ఔలియా ట్రస్టు ఆధ్వర్యంలో అయ్యప్ప మాల ధరించిన స్వాములకు ప్రత్యేకంగా భిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సై రంగనాథ్ గౌడ్‌లు విచ్చేసి స్వాములకు భిక్ష అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అయ్యప్ప స్వాములకు ఈ ట్రస్టు ఆధ్వర్యంలో భిక్ష ఏర్పాటు చేయడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా సోదర భావంతో మెలగాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ట్రస్టు ఫౌండర్ ఇమ్రాన్ సూఫీ, సభ్యులు జుబేర్ బాషా, తౌహిద్ నాయక్, ఖలీల్, దస్తగిరిలను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు.



# పెన్షన్‌కు నూతన మార్గదర్శకాలు



**వింజమూరు, నవంబర్24ప్రభాతవార్త:** ప్రభుత్వ తాజా మార్గదర్శకాల మేరకు ప్రస్తుతం పెన్షన్ పొందుతున్న పెళ్ళయిన పురుషులు మృతిచెందితే మరుసటి నెలలో పెన్షన్‌దారు భార్యకు వితంతువు పెన్షన్ పొందేందుకు అవకాశం ఉందన్నారు. నవంబర్ 1 నుండి పెన్షన్ పొందుతూ పురుషులెవరైనా మరణిస్తే అతని భార్యకు డిసెంబర్ నెల నుండి పెన్షన్ అందిస్తారని ఎంపిడిఓ శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. ప్రతి నెల పెన్షన్ పంపిణీ పూర్తయినవెంటనే సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ వారి పరిధిలోని చనిపోయిన పురుషుల పెన్షన్ దారుల వివరాలను అప్‌డేట్ చేస్తూ పెన్షన్‌దారుని భార్య ఆధార్‌కార్డు, మరణించిన వ్యక్తి మరణ ధృవీకరణ పత్రం అప్‌లోడ్ చేసి పెన్షన్ మంజూరుకు ఎంపిడిఓ లాగిన్‌కు పంపాల్సి ఉందన్నారు. ఇలా వచ్చిన దరఖాస్తులను మండల పరిషత్ కార్యాలయంలో పరిశీలన చేసి పెన్షన్ మంజూరుకు సిఫార్స్ చేస్తామన్నారు. పెన్షన్ దారులు మరణిస్తే ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా ఇస్తూ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను మండలంలోని అన్నిపంచాయతీల కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు నిబంధనలు పాటిస్తూ ఎవరూ నష్టపోకుండా పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పెన్షన్ పంపిణీ సమయంలో గ్రామంలోని లేనటువంటి పెన్షన్‌దారులు మూడు నెలలలోపు అరియర్‌తో సహా పెన్షన్ పొందేందుకు అవకాశం ఉందన్నారు. వరుసగా మూడునెలలు పెన్షన్ పొందని వారిని శాశ్వత వలసదారునిగా పరిగణించి పెన్షన్‌ను రద్దు చేస్తారన్నారు.

# నేటి నుంచి మారిన పాఠశాలల పనివేళలు




**కోవూరు, నవంబం24 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలల్లో బోధనను మరింత మెరుగులు దిద్దేందుకు తగు చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా నెల్లూరు జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని పాఠశాలల పనివేళలను మార్పు చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం 9 నుంచి 4 వరకు మాత్రమే పాఠశాలల పనివేళలు ఉన్నాయి. ప్రభుత్వం ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన పనివేళలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన పాఠశాలల్లో 9 నుంచి 5 గంటల వరకు పొడిగించారు. పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన నెల్లూరు జిల్లాలోని ప్రతి మండలం నుంచి ఒక ఉన్నత పాఠశాలను గానీ, హైస్కూల్ ప్లస్ పాఠశాలను గానీ ఎంపిక చేసుకుని వారం రోజుల పాటు ఈ పనివేళలను పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ నుంచి ఆదేశాల్లో పేర్కొన్నారు. అనంతరం ఈ వారం రో.జుల పాటు పాఠశాలల పనివేళలు పైలెట్ ప్రాజెక్టుగా మార్పు చేసిన పాఠశాలల నుంచి నివేదికను తీసుకుని ఈ నెల 30వ తేదిలోగా సంబంధిత డిప్యూటీ విద్యాశాఖ అధికారులు జిల్లా విద్యాశాఖ అధికారులకు పంపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు వచ్చాయి. కోవూరు మండలానికి సంబంధించి పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ పాఠశాలను ఈ పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి ఈ నెల 25 సోమవారం నుంచి 30వ తేది శనివారం వరకు పాఠశాల పనివేళలను ఉదయం 9 గంటల నుంచి 5 గంటల వరకు మార్పు చేసేలా చర్యలు తీసుకున్నారు.

## చిన్నారులకు మిఠాయిలు పంపిణీ



**నెల్లూరు, నవంబర్2 4, ప్రభాతవార్త-వైద్యం :** నగరంలోని వనంతోపు సెంటర్‌లో ఉన్న జనహిత చిన్నారుల వృద్దల ఆశ్రమం నందు పోనక మల్లిఖార్జునరెడ్డి సునందల కుమారుడు శశధర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఆదివారం వాత్సల్య చిన్నారుల మధ్య జరపడం జరిగింది. పిల్లలకు బర్త్‌డే వేడుకల్లో భాగంగా స్వీట్స్ కేకులు అందజేయడం జరిగింది. జనహిత వాత్సల్య చిన్నారుల మధ్య పెద్దలు సమక్షంలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని మల్లిఖార్జునరెడ్డి, సునందలు తెలియజేశారు. జనహిత చిన్నారుల వృద్దుల ఆశ్రమం నందు పిల్లలు వృద్దుల సమక్షంలో శశధర్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు జరుపుకునేందుకు ముందుకు వచ్చి మల్లిఖార్జునరెడ్డి, సునందల సేవలు అభినందనీయమని ఎపీ హసం జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో వాత్సల్య ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరావు, ఆశ్రమ సిబ్బంది మల్లిఖార్జున, గిరి తదితరులు పాల్గొన్నారు.

## అంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**విడవలూరు, నవంబర్ 24, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో గ్రామదేవతలగా వెలసిన శ్రీ అంకమ్మ తల్లికి ఆదివారం పూజలు నిర్వహించారు. అమ్మవారికి అభిషేకాలు అర్చనలు వివిధ రకాల పండ్లతో అలంకరణ చేశారు. సాయంకాలం అభిషేకం, కుంకుమార్చన పూల అలంకరణ, రాత్రి పల్లకి సేవ, భజన భక్త మండల వారిచే భక్తి గీతాలు కార్యక్రమం అత్యంత వైభవంగా జరిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా ఆలయ సేవకులు వ్యవహరించారు. ఆలయ అర్చకులు కొర్నాగిరి పాల్గొన్నారు.



## విద్యార్థిని సన్మానించిన వశిష్ట యాజమాన్యం



**కోవూరు, నవంబం24 ప్రభాతవార్త :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మన్యం జిల్లా పార్వతిపురంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి విలువిద్య పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైన వశిష్ట ఆంగ్ల మాధ్యమ పాఠశాల 8వ తరగతి విద్యార్థిని ఏ. ప్రీతిని పాఠశాల కరస్పాండెంట్ కోడూరు రాధికారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ప్రీతి 20 మీటర్ల విభాగంలో కాంస్య పతకం, 30 మీటర్ల విభాగంలో రజత పతకం సాధించి జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా ప్రీతిని కరస్పాండెంట్ సత్కరించి తమ పాఠశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేసిందని ఈ సందర్భంగా విద్యార్థినిని, కోచింగ్ ఇచ్చిన కోచ్ భరద్వాజ్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు.

## ఆర్యవైశ్యుల సంగం ఆధ్వర్యంలో వనబోజనాలు



**బిట్రగుంట,నవంబర్ 24,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన బోగోలు లోని శ్రీ చెన్నకేశవ దేవస్థానంలో ఆదివారం వాసవి క్లబ్,ఆర్యవైశ్య సంగం సంయుక్తంగా కార్తీక వనబోజనాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి వనబోజనాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉల్చి మల్లికార్జున రావు,గులుపూడి నర్సింహా రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నందాలమ్మకు విశేష పూజలు

**కొడవలూరు(విడవలూరు), నవంబర్ 24, ప్రభాతవార్త :** మండలం పద్మనాభ సత్రం గ్రామంలో వెలిసియున్న శ్రీ నందాలమ్మకు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి కుంకుమార్చన చేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పరిసర ప్రాంతాల నుండి వచ్చి మొక్కలు తీర్చుకొనుటకు నైవేద్యం సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## పిచ్చి మొక్కలతో సర్వే నెట్వర్క్.. పట్టించుకోని అధికారులు

**విడవలూరు, నవంబర్ 24, ప్రభాతవార్త** మండల కేంద్రం తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో ఉన్న డిజిటల్ సర్వే నెట్వర్క్ సుమారు లక్షా 50 వేలుతో ఏర్పాటు చేస్తే అది కాస్త పిచ్చి మొక్కలు కమ్ముకుపోయి కార్యాలయానికి వచ్చే ప్రజలకు దర్శనమిస్తుంది. మండలంలో సర్వే డిజిటల్ నెట్వర్క్ అధికారులతో పాటు రైతులకు కూడా సులువుగా పనులు జరుగుతున్నాయి. ఈ సర్వే డిజిటల్ నెట్వర్క్ సుమారు 72 కిలోమీటర్లు చుట్టుప్రక్కల ప్రాంతానికి నెట్వర్క్ అందించే శక్తి ఉంది. నిత్యం మండల కార్యాలయానికి అధికారులు వస్తుంటారు, పోతుంటారు, పట్టించుకునే వారు లేరని ప్రజలు వీధుల్లో చర్చించుకుంటున్నారు.

## మరుగుదొడ్లు నిర్మాణం పూర్తి చేస్తాం : ఏ.ఈ హరిత



**కొడవలూరు (విడవలూరు), నవంబర్ 20, ప్రభాతవార్త :** మండలంలో అంగన్ వాడి కేంద్రాలలో మరుగుదొడ్లు అవసరమని సంబం ధిత అధికారులు తెలపడంతో కేంద్రాల్లో స్థలం పర్యవేక్షించి పూర్తి నివేదిక జిల్లా అధికారులకు తెలుపగా కలెక్టర్ ఆర్ ఏ ఐ ఎన్ ఎస్ పథకం ద్వారా మరుగుదొడ్ల నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారని ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ హరిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 17 అంగన్వాడి కేంద్రాలను స్థలం గుర్తించాం ఒక్కొక్క మరుగుదొడ్డి నిర్మాణానికి 36 వేల రూపాయల చొప్పున 13 చోట్ల నిర్మాణ పనులకు రెండు చోట్ల పనులు పూర్తి చేసాం మిగిలినవి వర్షం వాతావరణం బట్టి నెల రోజుల్లో పూర్తిచేసి అంగన్వాడీ అధికారులకు అప్పగించడం జరుగుతుందని తెలిపారు.

## గడ్డితో నిండిపోయిన కాలువ పట్టించుకోని డ్రైన్ అధికారులు



**విడవలూరు, నవంబర్ 24, ప్రభాతవార్త** మండల కేంద్రం పెద్ద కాలువ నుండి దంపూరు గ్రామం మీదుగా పైడేరు వాగులోకి వెళ్లే కాలువ జమ్ము గడ్డితో నిండిపోయింది. ఈ కాలువ క్రింద రైతన్నల వందల ఎకరాల పొలం ఉంది వర్షాలు వస్తే కాలువ పొంగి పంట పొలాలతో పాటు పటేల్ నగర్, దంపూరు ఎస్టీ కాలనీ గ్రామాల్లోకి వర్షపు నీరు చేరుతుంది. దీంతో రైతన్నలకు ప్రజలకు ఇబ్బందులు తప్పవు ఈ కాలువ పూడిక తొలగింపులో సంబంధిత అధికారులు నిర్లక్ష్య వైఖరి చేస్తున్నారని రైతులు వాపోయా రు.ఇకనైనా ఉన్నత అధికారులు స్పందించి కాలువ పూడిక తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

## అభినందన సభకు భారీ సన్నాహాలు



**వింజమూరు, నవంబర్24ప్రభాతవార్త:** వింజమూరు కేంద్రంగా ఉదయగిరి నియోజకవర్గ స్థాయి టిడిపి అబి. నందన సభకు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ భారీ సన్నాహాలు చేపడు తున్నారు. ఆదివారం వింజ మూరులోని ఎస్వి కళ్యాణమండపం సమీపంలో అభినంద సభ జరిగే స్థలాన్ని పరిశీలించారు. డిసెంబర్3న జరిగే అబి .నందన సభకు ముఖ్య అతిథులకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి హాజరుకానున్న నేపథ్యం లో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సన్నాహాలు చేపట్టారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పార్టీ గెలుపుకోసం అహర్నిశలు కృషి చేసి విజయఢంకా మ్రోగించిన నేప ్థ్యంలో కార్యకర్తల అభినందన సభ నిర్వహించేందుకు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టదలిచామన్నారు. నియోజకవర్గంలోని 8మండలాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున అభినందన సభకు తరలి రావాలని కోరారు. ఈకార్ యక్రమంలో వేమిరెడ్డి పిఎ చల్లా పెంచలరెడ్డి, మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ టిడిపి పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, సొసైటీ మాజీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, మాజీ ఎంపిటిసి సభ్యులు గురజాల వెంకటరమణయ్య, సీనియర్ నాయకులు గువ్వల కృష్ణారెడ్డి, నాయకులు వనిపెంట వెంకటసుబ్బారెడ్డి, పట్టణ అధ్యక్షులు కోదూరు నాగిరెడ్డి, పాములపాటి మాల్యాద్రి, చేజర్ల భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపట్ల అవగాహన కలిగి ఉండాలి : ఎస్ఐ వీరప్రతాప్



**వింజమూరు, నవంబర్24ప్రభాతవార్త:** సైబర్ నేరాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వింజమూరుఎస్ఐ కె.వీరప్రతాప్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదే శాల మేరకు మండలంలో సైబర్ నేరాల పట్ల అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నా మన్నారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు పివిఆర్ కోడ్ పంపి దాన్ని స్కాన్ చేస్తే డబ్బులు వస్తాయని చెబితే నమ్మవద్దన్నారు. ఇలాంటి సమాచారం వచ్చినప్పుడు వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాల న్నారు.ఆధునిక కాలంలో ఒకవైపు సాంకేతికత సరికొత్త పుంతలు తొక్కు తుంటే మరో పక్క సైబర్ నేరగాళ్ళు నేరాలకు పాల్పడుతున్నారని అలాం టివారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరగాళ్ళు చేసే ఫోన్‌లకు గుర్తై డబ్బులు పోగొట్టు కోవద్దన్నారు. అధికారులు, నాయకులను లక్ష్యంగా చేసుకొని కొత్తపందాలో నేరాలు చేస్తున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. కొత్త వ్యక్తుల నెంబర్ల నుండి వచ్చే ఫోన్ కాల్స్‌కు, వీడియో కాల్స్ కు స్పందించరాదన్నారు. ఇలాంటి ఫోన్ కాల్స్ వచ్చిన వెంటనే డయల్ 100, 1930కి ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలన్నారు.

## నిత్యవసర సరుకులను సకాలంలో అందించండి



**నెల్లూరు, నవంబర్ 24, ప్రభాతవార్త-వైద్యం** పేదలకు ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర రేషన్ సరుకులను వారికి అందించమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ సంస్థ డైరక్టర్, తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా సీనియర్ నాయకుడు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి సూచించాడు. ఆదివారం జిల్లాలోని ఎండీయు(పీడీఎస్) డోర్ డెలివరి వ్యాన్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, ఎండీయు వాహనదారులు రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి ని నగరంలోని హరినాథపురం లో ఉన్న పట్టాభిరామిరెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్చాన్ని అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారి సమస్యలను తెలియజేసి పరిష్కరించాలని ఆయనను కోరారు. అనంతరం పట్టాభి రామిరెడ్డి మాట్లాడుతూ రేషన్ కార్డుదారులకు ఇబ్బంది కలిగించకుండా నిత్యవసరాలు సరుకులు సక్రమంగా డెలివరీ చేయాలని ప్రభుత్వం ఇచ్చినటువంటి రేట్లకే తీసుకోవాలని ఎక్కువ రేట్లు తీసుకోకూడదని తెలియజేశారు. అలాగే మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు.

## నగరంలో జనసేన నాయకుల విజయోత్సవ సంబరాలు




**నెల్లూరు, నవంబరు24 ప్రభాతవార్త-విద్య** మహారాష్ట్ర ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఘనవిజయం సాధించటం, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ప్రచారం చేసిన అన్నీ ప్రాంతాల్లో కూటమి అభ్యర్దులు అత్యుత్తమ విజయం సాధించిన సందర్భంగా ఆదివారం నగరంలోని సుబేదారుపేటలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. భారీ కేక్‌ను కట్ చేసి వారి ఆనందాన్ని చాటుకున్నారు. సేవా కార్యక్రమాలను చేపట్టారు.ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు దేశంలోనే ప్రప్రథమంగా ఆంధ్రాలో ఎని ్నకలు జరిగిన సందర్భంలో పోటీ చేసిన అన్నీ స్ధానాల్లో విజయదుంధుబి మెగించి నూటికి నూరుశాతం స్ట్రైక్ రేట సాధించటం జరిగిందని గుర్తుచేశారు. అలాగే ప్రస్తుత మహారాష్ట్ర ఎన్నికల్లో తమ అధినేత సభలు నిర్వహించిన అన్నీ ప్రాంతాల్లో కూటమి అభ్యర్ధులు విజయం సాధించటంతో అక్కడ కూడా నూటికి నూరుశాతం విజయాన్ని నమోదు చేసుకున్నారన్నారు. ప్రజాదరణ కలిగిన నాయకులు ప్రజల పక్షాన ఉంటే రాష్ట్రంలో అయినా, దేశంలో అయినా నూరుశాతం రికార్డులు నమోదు అవుతాయని అనటానికి ప్రస్తుత ఫలితాలే ప్రత్యక్ష నిదర్శనమన్నారు. దేశవ్యాప్తంగా అత్యధిగ ప్రజల మన్ననలు పొందిన నాయకునిగా తమ అధినేత పవన్ కళ్యాణ్ రికార్డులు తిరగరాశారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో అభివృద్ధికి పరుగుతు పెట్టిస్తున్న తమ నేత రాష్ట్రంలో మిక్కిలి ప్రజా దరణ పొందటం జరిగిందన్నారు. అంటని ప్రజా నాయకులు అధినేతనగా ఉన్న జనసేనలో తాముకూడా బాగస్వాములు అవ్వటం సంతోషంగా ఉందన్నారు. యువత అధినేత ఆశయసాధన కోసం పాటుపడుతూ ప్రజలకు చేరువ కావాలని పిలుపునిచ్చారు. నగర కార్యదర్శి హేమచంద్ర యాదవ్, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, కృష్ణారెడ్డి, యాసిన్ పాల్గొన్నారు.

## మంత్రి ఆనం సహకారంతో సిమెంట్‌రోడ్డు పనులు



**సంగం నవంబర్ 24 ప్రభాతవార్త** సంగం గ్రామ పంచాయితీలోని ముత్తరాసిపాలెంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రులు ఆత్మకూరు నియోజకర్గం శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో ఎన్ఆర్‌జిఎస్ కింద 10 లక్షల రూపాయాలతో 254 మీటర్లు సిమెంట్ రోడ్డు పనులకు ప్రారంభించినట్లు టిడిపి మండల పార్టీ అద్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్‌యాదవ్, కర్నాటి రవీంద్రరెడ్డి, 9 వ క్లష్టర్ ఇంచార్జి బాణా శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మంత్రి ఆనం రామ నారాయణరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కూటమి ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్ళు గా చేసుకోని ముందుకు వెళుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో సంగం యువనాయకులు కర్నాటి చరణ్‌రెడ్డి,మాగం గిరిబాబు, కె.మోహన్, కె.శీనయ్య, ముత్తారాసిపాళెం ఏరియా ప్రజలు పాల్గోన్నారు.

## శ్రీగంగా అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి వారికి అభిషేకాలు



బుచ్చి నవంబర్ 24 ప్రభాతవార్త కార్తీకమాసం పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెంలోని కనిగిరి రిజర్వాయర్‌లో ఉన్న శ్రీగంగా అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి (శివలింగానికి) మహిళలు పాలాభిషేకా లు, కుంకుమాభిషేకాలు, నిర్వహించారు. కుమారస్వామి భక్తుల చేత అభిషేకాలు నిర్వహించారు. కార్తీకమాసం పరమేశ్వరుడికి అత్యంత ప్రీతిపాత్రమైనదని ఆయన వివరించారు.స్వామి వారికి అభిషేకాలు చేస్తే సకల శుభాలు కలుగుతాయని అన్నారు.

## తన గెలుపుకు కృషిచేసిన కాపులను ఎన్నటికి మరువను..!



కావలి, నవంబర్24 ప్రభాతవార్త ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తనగెలుపుకు కృషిచేసిన కాపులను ఎన్నటికి మరువనని, కాపుల అభ్యున్నతికి పాటుపడతానని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణం పెంకులఫ్యాక్టరి సమీపంలోని ఏటూరి రామిరెడ్డి కళ్యాణమండపంలో ఆదివారం జరిగిన కాపుల కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. కాపునేతలు ఎమ్మెల్యేను గజమాలతో, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడారు. సంవత్సరంలోపు కాపుభవనాన్ని కావలిలో నిర్మిస్తామన్నారు. ఈ భవన నిర్మాణానికి 25లక్షలు ఆర్థికసహాయం అందచేస్తానని హర్షధ్వానాలమధ్య ప్రకటించారు. నీతి, నిజాయితి, ధైర్యం, పట్టుదలకు కాపులు పెట్టిందిపేరన్నారు. అన్ని రంగాల్లో కాపులు ముందుంటారన్నారు. తనను కాపు కుటుంబసభ్యుల్లో ఒకరిలా చూసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. కావలి నియోజకవర్గ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా కావలిని అభివృద్ధి చేస్తానన్నారు. కాపుల కార్తీక వనభోజన మహోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. పిల్లల నృత్యప్రదర్శన, కోలాటం, డ్యాన్సులతో హోరెత్తించారు. పండుగవాతావరణం నెలకొనింది. భారీసంఖ్యలో కాపు కుటుంబసభ్యులు తరలివచ్చి ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆటలపోటీల్లో గెలుపొందినవారికి ఎమ్మెల్యే చేతులమీదుగా బహుమ తులు అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ సర్జన్ డాక్టర్ యన్.ప్రభాకర్ నాయుడు, మాజీ ఎఎంసి చైర్మన్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, కాపుయువ నేత దేవరకొండ శ్రీనివాసులు, ప్రముఖ రియల్టర్‌లు వేముల చెన్నకేశవులునాయుడు, పసుపులేటి వెంకటేశ్వర్లు, జనసేన కావలినియోజకవర్గ ఇన్‌చార్జి అళహరి సుధాకర్, పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయివిఠల్, కాపునేతలు, తదితరులు పాల్గొన్నారు.

## అరెస్ట్, రిమాండ్, కోర్టుల్లో ముద్దాయిల హాజరుపై అవగాహన



**కావలి, నవంబర్24 ప్రభాత వార్త** కావలి పట్టణ కోర్టు ప్రాంగణంలోని పబ్లిక్ ప్రాసి క్యూటర్ హాలులో ఆదివారం కావలి సెషెన్స్‌కోర్టు అడిషనల్ పి.పి కె.రామకృష్ణ, ఎడియం కోర్టు ఎ.పి.పి కె.మృదులలు పోలీసు ప్రొసీజర్‌పై అవగాహన కల్పించారు. కావలి కోర్టుపరిధిలో ఉన్న సర్కిల్ ఇన్స్ పెక్టర్‌లు, ఎస్ఐలు, కోర్టు కానిస్టేబుళ్లు ఈ అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కావలి సెషెన్స్‌కోర్టు అడిషనల్ పి.పి రామకృష్ణ మాట్లాడుతూ అరెస్ట్, రిమాండ్, కోర్టునందు ముద్దాయిలను ఎలా హాజరుపర్చాలో అనే విష యాలపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో ఎ.పి.పి కె.మృదుల, సి.ఐలు, యస్.ఐలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## తీవ్ర పనిఒత్తిడిలో సచివాలయ ఉద్యోగులు



**నెల్లూరు అర్బన్, నవంబర్ 24, ప్రభాత వార్త** తీవ్ర పనిఒత్తిడితో సచివాలయ ఉద్యోగులు సతమతమోతు న్నారని గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (384/2022) జిల్లా అధ్యక్షులు షేక్. బషీర్ అహ్మద్ పేర్కొన్నారు. ఆదివారం నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యాలయంలో గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఏపిజిఈఎ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బసిరెడ్డి సుధాకర్ రెడ్డి, పివిఎస్‌టి రాంప్రసాద్, విడబ్ల్యూఎస్‌జిఈఎరాష్ట్ర ఉపాధ్యక్షులు ఇందూరుపల్లి మణి ముఖ్య అతిధులుగా పాల్గొని ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులకు ఏక కాలం పలు శాఖల విధులు అప్పగించడమే కాకుండా ఆయాశాఖల ఉన్నత అధికారులు ఒకే సమయంలో పర్యవేక్షిస్తూ, సచివాలయ ఉద్యోగుల స్వీయశాఖ విధినిర్వహణ పరిగణనలోకి తీసుకోకుండా చిన్నపాటి జాప్యం కూడా సహించమంటూ షోకాజ్ నోటీసులు ఇస్తామని హెచ్చరికలు జారీచేస్తూ సచివాలయ ఉద్యోగులను మానసికంగా ఒత్తిడికి గురిచేస్తున్నారని అన్నారు. ఏపిజిఈఏ జిల్లా అధ్యక్ష కార్యదర్సులు మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగుల సమస్య పరిష్కారానికి ఎపిజిఈఎ ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. సచివాలయ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు మణి మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులంతా ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న విడబ్ల్యూఎస్‌జిఈఎ కు అండగా నిలవాలని పిలుపు నిచ్చారు అనంతరం సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు వాటి పరిష్కార మార్గాల గురించి చర్చించడం జరిగింది. ఈ సమావేశం లో విడబ్ల్యూఎస్‌జిఈఎ ప్రధాన కార్యదర్శి శీలం బ్రహ్మ నాయుడు, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ఎస్ బాబురావు, ట్రెజరర్ శ్రీధర్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నయాజ్, పి మనోజ్, సంయుక్త కార్యదర్సులు ఎ. విజయ్ పవన్ కుమార్, బి. మస్తాన్ బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సుహాసిని, రామచంద్ర, సమీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్‌లో ఆడబిడ్డ ప్రసవం



**సైదాపురం, నవంబర్ 24, ప్రభాతవార్త** ఓ గర్భిణి పురిటి నొప్పులతో బాధపడుతూ 108 అంబులెన్స్‌లో ఆడబిడ్డకు జన్మనిచ్చిన సంఘటన సైదాపురం మండలంలో చోటు చేసుకుంది. 108 సిబ్బంది వివరాల మేరకు.. మండల కేంద్రమైన సైదా పురం పంచాయతీ పరిధిలోనిమొలకలపూండ్ల గ్రామానికి చెందిన పి.నందినికి ఆదివారం తెల్లవారుజామున పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే 108కి సమాచారం అందించారు.దీంతో వారుసకాలంలో ఆ గ్రామానికి చేరుకుని పురిటినొప్పులతో బాధపడుతున్న నందికి వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలోనే ఆమెఆడబిడ్డకు అంబులెన్స్‌లోనే జన్మ నిచ్చింది. తల్లిబిడ్డ క్షేమంగా ఉండటంతో తమ కుటుంబ సభ్యులు 108 వాహన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈఎన్‌టీ అశోక్‌కుమార్, బీవీ రమణయ్య తదితరులు ఉన్నారు.

## గిరిపుత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వ్యాసరచన పోటీలు






**నెల్లూరు కార్పొరేషన్, నవంబర్ 24, ప్రభాతవార్త:** గిరిపుత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని అయ్యప్ప గుడి దగ్గర ఉన్నటువంటి గుర్రం బాబయ్యా కల్యాణ మండపంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలు ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ పోటీలకు విశేష స్పందన తో పాటు ప్రతి గిరిజన విద్యార్థి విద్యే ఆయుధంగా ముందుకు సాగే విధంగా జరిగింది. గిరిపుత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బిర్సా ముండా వ్యాస రచన పోటీలకు ఉమ్మడి నెల్లూరు జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఈ పోటీలకు ముఖ్య అతిథిగా నెల్లూరు నగర మేయర్ స్రవంతి జయవర్దన్, ఉలవపాడు జెడ్.పి.టీసి చేవూరు అరుణా, సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ స్రవంతిజయవర్దన్ మాట్లాడుతూ గిరిపుత్ర ఫౌండేషన్ వారు బిర్సా ముండా గారి జీవిత చరిత్ర పై వ్యాసరచన పోటీలు నిర్వహించడం ద్వారా బ్రిటిషర్లతో స్వాతంత్ర్యం కోసం పోరాడి గిరిజనుల పోరాట పటిమను చాటి చెప్పిన వ్యక్తి బిర్సా ముండా చివరికి బ్రిటిషర్ల చేతిలో జైలులో విషప్రయోగానికి గురై వీరమణం పొందిన మహనీయులు బిర్సా ముండా అంతే కాకుండా గిరిజన విద్యార్థులలో ఈ వ్యాసరచన పోటీలు పోటీ తత్వాన్ని పెంపొందించి వారి వ్యక్తిత్వ వికాసాన్ని ప్రోత్సాహించడం చాలా సంతోషం, గిరిపుత్ర ఫౌండేషన్ వారికి నా అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ సందర్భంగా గిరిపుత్ర ఫౌండేషన్ నిర్వాహకులు చేవూరు శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ వ్యాస రచన పోటీలకు జిల్లా నలుమూలల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు వారిని ప్రోత్సహించి టీచర్స్ కి తల్లి తండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు విద్యార్థిని -విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 350 మంది విద్యార్థిని -విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆక్రమణ భూమిపై స్పష్టతలేని పారెస్టు,దేవాలయ అధికారులు

**వలేటివారిపాలెం నవంబరు 24, ప్రభాతవార్త** మాలకొండలో అక్రమణలకు గురైన భూమి ఏ డిపార్టుమెంటుకి చెందినది అనే విషయమై పారెస్టు,దేవాదాయ శాఖాధికారులుకు స్పష్టత లేకపోవడం దురదృష్టం.సదరు భూమి తమశాఖది కాదంటే తమశాఖది కాదంటూ దేవాదాయ,పారెస్టు డిపార్టమెంట్ల అధికారులు దాటవేస్తుండడం గమనార్హం.వీరి నిర్లక్ష్యం ఆక్రమణదారులను పెంచిపోషిస్తుంది.మాలకొండ ఆలయానికి ఏడాదికి రూ.15కోట్ల రూపాయల ఆదాయం ఉంది,డిప్యూటీ కమాషనర్ స్ధాయి ఆలయమిది.ఈ ఆలయం సుమారు 433 ఎకరాల అటవీవిస్తీర్ణం ఉంది.పలు గ్రామాల్లో సైతం ఆస్తులు ఉన్నాయి.వీటిపై రికార్డెడ్ ధృవపత్రాలతోపాటు సంబంధిత అధికారులు విధుల్లో చేరేటపుడు అవగాహన కలిగి ఉండాల్సిన అవసరము ఎంతైనా ఉంది.అయితే మాలకొండ ఆలయభూమి చుండి అటవీ సెక్షన్ భూమి పక్కపక్కనే ఉన్నాయి. దీంతో వీటి విస్తీర్ణం,హద్దులపై ఆలయఅధికారులుకు గానీ,చుండి సెక్షన్ పారెస్టు అధికారులకు గానీ పూర్తిస్ధాయిలో అవగాహనలేదనడానికి ప్రస్తుత ఆక్రమణల సమస్యే ప్రత్యక్ష ఉదాహరణగా పలువురు వ్యాఖా యనిస్తున్నారు.

వివరాల్లోకి వెళితే..మాలకొండ దేవాలయానికి అయ్యవారిపల్లె రెవిన్యూలో ఖాతా నంబరు 20001402లో సర్వేనంబరు 121లో సుమారు 433.40సెంట్లు అటవీభూమి ఉంది. కొండపైన కొండకింద గల ఈ భూమిలో కొండలు,గుట్టలు ఉండేవి.భక్తుల అవసరాల మేరకు వీటిని చదును చేసి పలు భవనాలను, రహదా రులను నిర్మించారు.గతంలో మరికొంత భూమిని మాలకొండ నివాసితులుకు ఇంటినివేశన స్ధలాలకు పొజిషన్ ఇవ్వగా ఇండ్లు నిర్మించుకొని నివాసాలు ఉంటున్నారు.గతంలో ఈ సర్వేనంబరు ఆక్రమణలకు గురవుతుందని అప్పటి ఆలయ అధికారులు న్యాయస్ధానాలు ఆశ్రయించారు.ఇప్పటికీ న్యాయస్ధానంలో నలుగుతుంది .అయినా ఆలయభూమి ఏదో,పారెస్ట్ భూమి ఏదో ప్రస్తుతం స్ధానికంగాఉన్నటువంటి ఈ రెండుశాఖల అధికారులకు స్పష్టత లేకపోవడం పలువురిని ఆశ్చర్యచకితులును చేస్తుంది.అధికారులు విధుల్లో చేరేటపుడు చార్జీ తీసుకునేటపుడు ఆలయానికి గల ఆస్తులు,అప్పులుతోపాటు పూర్తి వివరాలుతో చార్జీ తీసుకుంటారు .అలాంటపుడు ఈ విషయమై స్పష్టత లేకపోవడం సంబంధిత అధికారుల నిర్లక్ష్యంగా పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.సమస్య ఉత్పన్నం అయ్యేంతవరకు స ్పష్టత కోసం ప్రయత్నించకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది.తాజాగా ఈ విషయమై రెవిన్యూ అధికారులను సంప్రదించాలని అటవీ శాఖాధికారులు నిర్ణయించారు.ఈ మేరకు జాయింట్ ఇన్స్‌పెక్షన్ కోసం తహసిల్దార్‌ని సంప్రదించనున్నట్లు చుండి సెక్షన్ అటవీ శాఖాధికారి సురేష్ తెలిపారు.

## ఓటు హక్కును నమోదు చేసుకోవాలి



**కోవూరు, నవంబం24 ప్రభాతవార్త :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోవూరు తహసీల్దార్ నిర్మలానందబాబా తెలిపారు. కోవూరు మండలంలోని పలు కేంద్రాలను ఆదివారం ఆయన స్పెషల్ క్యాంపెయిన్ డే సందర్భంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఓటరు లిస్టులో ఓటర్లకు సంబంధించి ఏమైనా తప్పుఒప్పులు ఉన్నా, వేరే ప్రాంతానికి ఓటును మార్పు చేసుకోవాలన్నా నిర్ణీత ప్రొఫార్మాలో దరఖాస్తును పూర్తి చేసి వారి వారి పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉన్న బూత్ లెవల్ అధికారులకు ఇవ్వాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా మృతిచెందితే అటువంటి వాటిని కూడా డెత్ సర్టిఫికెట్ ఆధారంగా డిలీట్ చేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ స్టేషన్ పరిధిలోని బీఎల్‌వోలు ఉన్నారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించాలి



**కోవూరు, నవంబం24 ప్రభాతవార్త :** వాహనాలు నడిపేవారు తప్పక ట్రాఫిక్ నియమాలు పాటించడమే కాకుండా ప్రాణరక్షణకు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు సర్కిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం కూడా చట్టరీత్యా నేరమన్నారు. అదేవిధంగా వాహనం నడిపే వారు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా రహదారిలో ప్రయాణించే సమయంలో రాంగ్ రూట్‌లో వెళ్లడం వలన అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటాయన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనంలో గానీ, కారులో గానీ ప్రయాణించే సమయంలో సెల్ ఫోన్‌తో మాట్లాడడం వలన అనేక నష్టాలు ఉన్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా పోలీస్ శాఖ అందించే సలహాలు సూచనలు పాటించి గమ్యాలకు క్షేమంగా చేరాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## జర్నలిస్ట్ నారాయణను పరామర్శించిన ఎమ్మెల్యే



కావలి, నవంబర్24 ప్రభాతవార్త కావలి పట్టణ జర్నలిస్ట్ క్లబ్ సభ్యుడు, జర్నలిస్ట్ బొగ్గవరపు నారాయణను కావలి డాక్టర్ రామస్వామి సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదివారం పరామర్శించారు. రోడ్డుప్రమాదంలో గాయపడి ఆయన డాక్టర్ రామస్వామి వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వైద్యశాలకు వెళ్లి పరామర్శించారు. డాక్టర్ రామస్వామి సూపర్‌స్పెషాలిటి వైద్యశాల ఛైర్మన్ డాక్టర్ రామస్వామితో ఎమ్మెల్యే మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని నారాయణను కోరారు.